## పాఠము- 53

# "అల్లాహ్ నీకు ఇష్టమైతే నన్ను క్షమించు" అనకూడదు

హజరత్ అబూ హురైర (రజి అల్లాహు అన్హు) ఈ విధముగా ఉల్లేఖించిరి: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఈ విధముగా ఉద్బోధించారు:

మీలో ఎవ్వరూ ''ఓ అల్లాహ్! నీకు ఇష్టమైతే నన్ను క్షమించు'' అని లేదా ''ఓ అల్లాహ్! నీకు ఇష్టమైతే నాపై దయతలుచు'' అని ప్రార్థించరాదు. నిశ్చయముగా అల్లాహ్‌ను స్థయిర్యము మరియు విశ్వాసముతో ప్రార్థించి వేడుకోండి. ఎందుకంటే, అల్లాహ్‌ను వారించగల వాడెవ్వడూ లేడు.

*(సహీ బుఖారీ, సహీ ముస్లిం)*

మీరు అల్లాహ్‌ను పెద్ద పెద్ద యోగ్యములు ప్రసాదించమని ప్రార్థించండి. ఎందుకంటే, అల్లాహ్ వద్ద ఏదీ పెద్దది కాదు. *(సహీ ముస్లిం)*

## దీనిలో 5 ప్రకరణములు కలవు

1) అల్లాహ్‌ను ప్రార్థించునప్పుడు షరతు పెట్టి ప్రార్థించరాదు.

2) షరతులతో కూడిన ప్రార్థన నిషేధానికి కారణము తెలుపబడెను.

3) స్థయిర్యముతో, విశ్వాసముతో అల్లాహ్‌ను ప్రార్థించవలెను. వేడుకోవలెను.

4) అల్లాహ్‌ను పెద్దపెద్ద యోగ్యములు ప్రసాదించమని వేడుకొనవలెను.

5) అల్లాహ్‌ను పెద్ద యోగ్యములు ప్రసాదించమని వేడుకోవలెనని పలుకుటకు గల కారణము తెలుపబడెను.